www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 24 | మార్చి | 2026
పేజీలు : 8

## కొనసాగుతున్న పోరాట వారసత్వం





**-ఐదవ తరానికి భగత్‌సింగ్‌ను పరిచయం చేస్తున్న శాంతికౌర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** శాంతికౌర్‌ది ఇప్పటి పాకిస్తాన్‌లోని లాహోర్ ప్రాంతం. అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న శాంతి కౌర్ కుటుంబం ఎట్టకేలకు ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో స్థిరపడింది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తమ కుటుంబ వారసత్వాన్ని ఈ దేశం కోసం నిలబెట్టాలని ఆమె తపనపడుతుంది. అందులో మిగతా 2లో..

### ● 'రైతు భరోస'లో జాప్యం

# విశ్వసనీయత కోల్పోతున్న సర్కార్..!


**-ఇప్పటికే మూడు దఫాలు ఎగవేత..?**
**-ఆరువేలు జమ, మార్క్‌ఫెడ్ జాడేది?**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయం రైతు భరోసా విషయంలో విశ్వసనీయత కోల్పోతుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలు రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. ఇప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నది. ఈ ఏడాది యాసంగికి సంబంధించినదా లేక వచ్చే ఖరీఫ్‌దా అన్న దానిపై రైతుల్లో సంశయం వ్యక్తమవుతుంది. అధికారంలోకి రాక ముందు ఎకరానికి రూ. 15,000 ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చేసరికి రూ. 12,000 వేస్తున్నారు. ఇది కూడా సక్రమంగా వేయకపోవటం అందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణమని చెప్పటం జరుగుతుంది. రైతు భరోసా అంటే రైతులు పంటలు సాగు మిగతా 2లో..





## కోల్డ్ స్టోరేజిలో ఎగిసి పడుతున్న మంటలు



**ప్రజాపక్షం/మధిర :** ఖమ్మం జిల్లా మధిర మండలం ఆత్కూరు గ్రామంలోని సాయిబాలాజీ కోల్డ్‌స్టోరేజిలోని కోట్ల రూపాయలు విలువ చేసే రైతులు నిల్వ చేసిన మిర్చికి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా నిప్పు అంటుకున్న విషయం విధితమే. గత మూడు రోజులుగా మంటలు ఆర్పేందుకు యుద్ధప్రతిపాదికన అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నా మంటలు మాత్రం అదుపు కావటం లేదు. సోమవారం కూడా సాయిబాలాజీ కోల్డ్ స్టోరేజిలో మంటలు ఎగిసి పతుడుంటంతో స్థానికులు ఆందోళన మిగతా 2లో..

## పెన్షనర్లను విభజించే హక్కు ఎవరిచ్చారు..

**-కేంద్ర సర్కార్‌పై పెన్షనర్ల మండిపాటు**
**-25న నిరసన దినం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పెన్షనర్లను విభజించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎవరిచ్చారని పెన్షనర్లు మండిపడుతున్నారు. పెన్షనర్లను పాత, భవిష్యత్తు పెన్షనర్లను విభజించి వివక్ష చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఈనెల 25న బ్లాక్‌డేను పాటించనున్నారు. పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు పెన్షనర్లు మిగతా 2లో..



## భారతదేశ స్ఫూర్తి ప్రధాత భగత్‌సింగ్




**-రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**
**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారతదేశపు స్ఫూర్తి ప్రధాత భగత్‌సింగ్ అని ఆయన త్యాగం, పోరాటం, దేశభక్తి అజరామరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. నునుగు మీసాల ప్రాయంలోనే రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్ ఎన్నో ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచారని ఆయన తెలిపారు. భగత్‌సింగ్ 95వ వర్థంతిని పురస్కరించుకుని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. పాత సిపిఐ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహం వరకు కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనను ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వారు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంపూర్ణ మిగతా 2లో..

# విశ్వసనీయత కోల్పోతున్న సర్కార్..!

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు పెట్టే పెట్టుబడికి దన్నుగా నిలవటం అని నేతలు చాలా సార్లు చెప్పారు. పెట్టుబడి పెట్టడం పూర్తయి పంట చేతికొచ్చే దశలోనూ పెట్టుబడి సాయం అందకపోవడం శోచనీయం. మార్చి 22న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నగదు జమ చేస్తున్నామని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ప్రకటించారు. కాని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం మాట్లాడిన మాటలను బట్టి చూస్తే రైతు భరోసా జమ చేసే ప్రక్రియ చాలా ఈడిక  గా సాగే అవకాశం కనిపిస్తుంది. గత ఖరీఫ్‌లోని 8,800 కోట్ల రూపాయలను ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేశారు. గతేడాది బడ్జెట్‌లో రూ. 18వేల కోట్లు కేటాయించగా కేవలం రూ. 8,800 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.18వేల కోట్లలో మిగిలిన డబ్బు దారి మళ్లిందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ఏడాది కూడా రైతు భరోసాకు రూ.18వేల కోట్లు కేటాయించిన సంగతి విధితమే. ఎకరంతో మొదలయ్యే ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం రైతుల ఖాతాల్లో ఆరువేల చొప్పున జమ అయ్యాయి. ఎంత భూమి ఉన్న ఆరువేలు మాత్రం రైతు భరోసా క్రింద జమ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా ఈ ప్రక్రియ 45 రోజుల పాటు జరుగుతుంది. కాస్త ఇటు ఇటు అయితే ఖరీఫ్ సీజన్ వరకు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఖరీఫ్‌కు అందించాల్సిన పెట్టుబడి సాయం మాటేమిటన్న ప్రశ్న రైతుల మదిలో మెదులుతుంది. వాస్తవ పరిస్థితులను ఆలోచిస్తే గత కొన్నేళ్లుగా సాగు కలిసి రావడం లేదు. వ్యవసాయ రంగం తీవ్ర కష్టాలను, నష్టాలను ఎదుర్కొంటున్న సమయంలో కౌలు రైతుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. పండిన పంటలకు గిట్టుబాటు ధర లభ్యం కావడం లేదు. పండితే ధర ఉండదు, ధర ఉన్నప్పుడు పంట పండదు. ఈ సమస్యలో పడి రైతులు కుదేలవుతున్నారు. గతేడాది మొక్కజొన్న సాగు చేసిన రైతులకు దిగుబడులు అధికంగా రావడంతో పాటు మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగి క్వింటా రూ. 2,400ల చొప్పున కొనుగోలు చేయడంతో రైతులకు ఫర్వాలేదనిపించింది. కాని గతేడాది మిర్చి రైతులు మాత్రం దిగుబడులు రాక ధర లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాని ఈ ఏడాది సీన్ రివర్స్ అయి మిర్చి రైతుల పరిస్థితి ఆశాజనకంగా ఉండగా మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. మిర్చి రైతులకు దిగుబడుల సంగతి ఎలా ఉన్న ధర మాత్రం  రైతులు కోరుకున్నవిధంగా ఉంది. కాని మొక్కజొన్న దిగుబడులు ఫర్వాలేదనిపించినా ధర మాత్రం సగానికి పడిపోయింది. మొక్కజొన్నకు మద్ధతు ధర క్వింటా రూ.2,400 ఉండగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు క్వింటా రూ.13,00 నుంచి రూ.14,00లకు మించి కొనుగోలు చేయడం లేదు. రైతు భరోసా రూపంలో పెట్టుబడి సాయం అందించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయడం కూడా అంతే ముఖ్యం. గతేడాది మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలను కొనుగోలు చేసిన ప్రభుత్వం ఈ ఏడాది ముఖం చాటేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసినట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికీ యాసంగికి సంబంధించి పూర్తి స్థాయిలో పెట్టుబడి సాయం అందకపోవడం, గిట్టుబాటు ధర లభ్యం కాకపోవడంతో రైతాంగం సాగంటే జంకే పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వం మిగిలిన విషయాలలో రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడిన రైతుబంధు విషయంలో మాత్రం నీ, నా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రైతుల ఖాతాల్లో నగదు జమ చేసింది. రేవంత్ సర్కార్ కూడా రైతుల పట్ల సానుకూల ధోరణిని అవలంభిస్తున్న మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టడం, రైతు భరోసాను త్వరితగతిన జమ చేయడం ద్వారా రైతాంగంలో ప్రభుత్వం పట్ల ఉన్న విశ్వసనీయతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే  గత అనుభవాలు తెలియనివి కావుగా.

# భారతదేశ స్ఫూర్తి ప్రధాత భగత్‌సింగ్

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్ర్యాన్ని కోరుతూ భగత్ సింగ్ వీరోచిత పోరాటాలు నిర్వహించారన్నారు. సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లతో కలిసి భగత్‌సింగ్ జరిపిన పోరాటం సువర్ణక్షర లిఖితమన్నారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాట యోధుల్లో భగత్‌సింగ్‌ది అత్యున్నత స్థానమని పిన్న వయస్సులోనే సమాజాన్ని అధ్యయనం చేయడంతో పాటు ప్రజలను చైతన్యవంతం చేయడంలో భగత్‌సింగ్ చేసిన కృషి అమోఘమన్నారు. ప్రస్తుతం బిజెపి పాలనలో భారత రాజ్యాంగం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటుందని రాజ్యాంగ సవరణ ద్వారా ప్రత్యక్షంగానో పరోక్షంగానో నిరంకుశ పాలన సాగించాలని బిజెపి యత్నిస్తుందని సురేష్ తెలిపారు. అందుకే రాజ్యాంగ సవరణల పేరుతో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రశ్నించే హక్కును కాలరాస్తుందన్నారు. మతం పేరుతో ఈ దేశాన్ని విభజించి లబ్ది పొందాలని చూస్తున్న బిజెపి ఆలోచనలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో  యువతరం పోరాడాలని  పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో ప్రైవేటీకరణ పుణ్యమా అని ఆలోచనలు చచ్చిపోతున్నాయని,  విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఏఐఎస్ఎఫ్ పై ఉందన్నారు.

**భగత్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి :**

భగత్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ డిమాండ్ చేశారు. భగత్‌సింగ్ పోరాటాల కారణంగానే దేశంలో విప్లవోద్యమాలు బలపడ్డాయన్నారు. భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ లాంటి పోరాట యోధునికి భారతరత్న ఇచ్చేందుకు ఎందుకు సంశయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు మేకల శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, ఎం.లక్ష్మణ్, షేక్ నాగులమీరా, ఆకాష్, పవన్, గోపి, సాయి, సరస్వతి,  భద్రమ్మ, మౌనిక, లావణ్య, మానస, నవ్య, సంధ్య, రాజేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో :**




అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్థంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, మద్దోజు శ్రావణ్‌కుమార్, చింతల రమేష్, మామిడాల కిరణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లను విభజించే హక్కు ఎవరిచ్చారు..

(మొదటిపేజీ తరువాయి)



సిద్ధమవుతున్నారు. సామాజిక భద్రత, వృద్ధాప్య పింఛన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తుందని ఆర్థిక బిల్లులోని నాల్గవ భాగంలో సిసిఎస్ నియమాలను సవరించారని పెన్షనర్ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. సవరణ ద్వారా పెన్షనర్లలో కొందరికీ ఎనిమిదవ వేతన సంఘ ప్రయోజనాలు వర్తించవని ఎనిమిదవ వేతన సంఘం అమల్లోకి వచ్చిన తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వారికి మాత్రమే ప్రయోజనాలు వర్తిస్తాయని ప్రభుత్వం పేర్కొనడం విభజించి పాలించడమేనని పెన్షనర్ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల వివక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందని 30 ఏళ్లకు పైబడి సేవలందించిన వారిని వృద్ధాప్యంలో ఈ రీతిగా అగౌరవపరిచి ఇబ్బందులు పెట్టడాన్ని నిరసిస్తూ ఈనెల 25న బ్లాక్ డే పాటించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెన్షనర్ల సంఘాలు ఆందోళనకు పిలుపునిచ్చాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడంతో పాటు తక్షణం ఆర్థిక బిల్లులోని నాల్గవ భాగం సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

### ఇప్పటికైనా న్యాయస్థానం తీర్పును అమలు చేయాలి : పుల్లయ్య

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును గౌరవించి న్యాయ స్థానం నిర్ణయించిన తుది గడువు లోగా పింఛన్ బకాయిలను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేసిన జాప్యం కారణంగా పదుల సంఖ్యలో పింఛన్‌దారులు ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులకు గురై మరణించారని ఆయన తెలిపారు. గతంలోనూ ప్రభుత్వం న్యాయస్థానానికి ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు. కేవలం న్యాయ స్థానాన్ని ఆశ్రయించిన వారికే కాకుండా 2024 మార్చి తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వారందరికీ ఏప్రిల్ తొమ్మిది లోపు బకాయిలు చెల్లించాలని పుల్లయ్య డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల చూపుతున్న వివక్ష పూరిత ధోరణికి వ్యతిరేకంగా 25న జరిగే నిరసన ప్రదర్శనలో పింఛన్‌దారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, ఐక్య పోరాటాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# కొనసాగుతున్న పోరాట వారసత్వం

(మొదటిపేజీ తరువాయి)

భాగంగానే తన మనవలను భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా పాత బస్టాండ్ సమీపంలోని భగత్ సింగ్ విగ్రహం వద్దకు తీసుకువచ్చి విగ్రహానికి పూలమాల వేయించడంతో పాటు భగత్‌సింగ్ పోరాట చరిత్ర గురించి వారికి వివరించింది. వివరాల్లోకి వెళితే... శాంతికౌర్ తాత బలియాన్ సింగ్. ప్రస్తుత పాకిస్తాన్‌లో గల పంజాబ్ రాష్ట్రంలోని లాహోర్ ప్రాంతం. భగత్‌సింగ్ కూడా ఆ ప్రాంతంలోనే ఉండేవాడు. భగత్‌సింగ్ లాగే బలియాన్ సింగ్ సోదరులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. బలియాన్ సింగ్‌తో సహా ముగ్గురు సోదరులు ప్రాణాలు కోల్పోగా మిగిలిన దిలీప్ సింగ్ తన కుటుంబ సభ్యులను తీసుకుని బతుకుదెరువు కోసం రాష్ట్రాలు తిరుగుతూ వచ్చి 60 ఏళ్ల క్రితం ఖమ్మంలో స్థిరపడ్డారు. పోరాట కుటుంబం నుంచి వచ్చిన దిలీప్ సింగ్ మనవరాలు శాంతికౌర్ ఇప్పటి తరానికి చెందిన పిల్లలను తీసుకు వచ్చి ప్రతి ఏటా భగత్‌సింగ్‌కు నివాళులర్పించడంతో పాటు భగత్‌సింగ్ వీరగాధను వారికి తెలియజేప్పడం జరుగుతుంది. శ్రమించి జీవించే శాంతికౌర్ కుటుంబం భగత్‌సింగ్ వర్థంతిని గుర్తుంచుకుని జరపడమే కాకుండా రాబోయేతరానికికూడాతెలియజేప్పడం అభినందనీయం. శాంతికౌర్‌ను పలువురు అభినందిస్తున్నారు.

# కోల్డ్ స్టోరేజిలో ఎగిసి పడుతున్న మంటలు

(మొదటిపేజీ తరువాయి)

చెందుతున్నారు.  మధిర వైరా ప్రధాన రహదారిలోని ఆత్కూరు వద్ద సాయిబాలాజీ కోల్డ్ స్టోరేజిలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం సంఘటన సంచలనం కలిగించింది. గత 15ఏళ్ల సంవత్సరాల క్రితం ఇదే తరహాలో మండల పరిధిలోని దెందుకూరు సమీపంలోని వల్లభ కోల్డ్ స్టోరేజిలో కూడా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి కోల్డ్‌స్టోరేజి పూర్తిగా కాలిపోయి కూలిపోయిన సంగతి అందరికి తెలిసిందే. సాయిబాలాజీ కోల్డ్ స్టోరేజిలోని మంటలను అదుపు చేసేందుకు మధిర, వైరా నుండి ఫైర్ ఇంజన్‌తో పాటు హైద్రాబాద్ నుంచి స్పెషల్ ఫైర్ ఇంజన్‌ను తెప్పించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా మంటలు అదుపు కావటం లేదని అధికారులు తెలుపుతున్నారు. సాయిబాలాజీ కోల్డ్ స్టోరేజిలో సుమారు 300మంది రైతులకు సంబంధించిన రూ.25కోట్ల విలువ కలిగిన మిర్చి బస్తాల నిల్వ ఉన్నట్లు రైతులు చెప్పుతున్నారు. అయితే సాయిబాలాజీ కోల్డ్‌స్టోరేజి అగ్ని ప్రమాద సంఘటనపై రైతుల్లో, ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు తెలిసింది. కోల్డ్ స్టోరేజి యాజమాన్యం ఇన్సూరెన్స్ కోసం కోల్డ్‌స్టోరేజి తగులబెట్టారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. గత నెలరోజులుగా కోల్డ్‌స్టోరేజి యానజమాన్యం వ్యవహరించిన తీరుపై రైతులు బహిరంగంగా విమర్శలు చేయటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏదీఏమైనా సాయిబాలాజీ కోల్డ్‌స్టోరేజిలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం వలన కోల్డ్‌స్టోరేజి పూర్తి దగ్ధమై కూలిపోయి అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి చేయాలి




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** దేశ స్వాతంత్ర్య కోసం భగత్ సింగ్ 23 సంవత్సరాల వయస్సులోనే పోరాడిన ధీరుడని రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలోని కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలోభగత్ సింగ్ 95వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మతాలు కులాలు మధ్య చిచ్చు పడుతూ తమ రాజకీయ పబ్బం గడుపుకుటుందని విమర్శించారు. భగత్‌సింగ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దివ్వెల వీరాంజనేయులు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సాయి, కొండపాటి నరేంద్ర, కొమ్మూరి నరేష్, నాయిని అక్షయ్, గణేష్ శీలం జగన్మోహన్‌రెడ్డి కోట శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు విడతల వారీగా అర్హులైన ప్రతీ గిరిజన కుటుంబానికి అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారుకు హాజరైన ఆయన పలు ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా వాటిని పరిశీలించి ఆయా శాఖల అధికారులకు బట్వాడా చేసి ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, పరిష్కారానికి నోచుకోని వాడిపై తగిన నివేదికుల వీలైనంత త్వరగా సమర్పించాలన్నారు. అందిన ప్రతీ దరఖాస్తును ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ చేయాలని, అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకునండా గిరిజనులకు మేలు చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### - రెండవ డివిజన్‌లో పర్యటించిన మేయర్ మూడ్ గణేష్



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజలు అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావాలని అపుడే మెరుగైన ఫలితాలు వస్తాయని కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. పాల్వంచలోని రెండవ డివిజన్‌లో సోమవారం డిప్యూటి మేయర్ లలిత, కార్పోరేటర్ భవితలతో కలిసి పర్యటించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంధర్భగా డివిజన్‌లో సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. డ్రైనేజీలు, పారిశుద్ద్యం, తాగినీటి వసతులను పరిశీలించారు.  ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ రాము, శానిటైజర్ ఇన్స్‌పెక్టర్ రవి, నాయకులు తుమ్మల శివారెడ్డి, మద్రబోయిన శ్రీను, ఉన్నం నాగేశ్వరరావు, రాహుల్, స్థానిక ప్రజలు, మిషన్ భగీరథ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి



ప్రజాపక్షం/చింతకాని : విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి చింతకాని మండల వ్యాప్తంగా సీపీఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. చింతకాని మండలం బస్వాపురం, నాగిలిగొండలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ దేశభక్తుల కుటుంబంలో జన్మించడంతో పోరాటం వారసత్వంగా వచ్చింది. జలియన్‌వాలాబాగ్ సంఘటన భగత్ సింగ్‌ను కలిసి వేసింది. దేశవ్యాప్తంగా విప్లవకారులను సమీకరించి పార్లమెంట్‌పైన పొగబాంబులు వేసి బ్రిటీష్ వారి నల్లచట్టాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపి అరెస్ట్ అయ్యాడన్నారు. కమ్యునిస్ట్ పార్టీపైన నిషేదం ఉండడం వల్ల కీర్తికిసాన్ పత్రికలో పార్టీలో పనిచేశాడన్నారు. దేశ వ్యాప్తంగా హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోషియేషన్ చంద్రశేఖర్ అజాద్ కలిసి నిర్మించారన్నారు. లాలాజీ మరణానికి కారకుడైన పోలీస్ అధికారి సాండర్స్ హత్యకేసులో భగత్ సింగ్ , రాజగురు, సుఖదేవ్‌లకు కాపిటల్ పనిష్మెంట్ ఉరిశిక్ష విధించారు.వారి మరణం దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని వేగవంతం చేసింది. ప్రస్తుత సామ్రాజ్య వాద యుద్ధానికి వ్యతిరేకంగా కార్పొరేట్ లకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకు యువత పోరాడటమే భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బస్వాపురం, నాగిలిగొండ సర్పంచ్‌లు ఆవుల నర్సింహారావు, వేపూరి పద్మ, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, జిల్లా సమితి సభ్యులు రాసాల గోపాలరావు, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, బద్దల నర్సింహారావు, షేక్ హుస్సేన్, పంది శేఖర్, మామిడాల యాలాద్రి, చాట్ల ముఖర్జీ, బాబు పెద్ద వెంకటి, అరికోట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**-ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నడ్డి చందు తనకు లంగ్ క్యాన్సర్ వచ్చిందని వైద్య చికిత్స కోసం సిఎంఆర్‌ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. కామేపల్లి మండలం సాతానిగూడెంకు చెందిన డి. చిన్నవెంకయ్య సర్వే నెం. 175/ఘ లో వారసత్వ భూమి 17.30 ఎకరాలు ఉందని అందులో 7.03 ఎకరాలు కొందరు అక్రమించారని దానిని విచారించి తమ భూమిని తమకు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. తిరుమలాయపాలెం మండలం గోపాయిగూడెంకు చెందిన షేక్ పెంటుసాహెబ్ తనకు వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం నగరానికి చెందిన సామాజిక కార్యకర్త కె. వెంకన్న కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారని వీటిని తొలగించాలని దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షారైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

**-సామ్రాజ్యవాదంతో పెనుముప్పు**
**-సంయుక్త కిసాన్ మోర్చా**



-ప్రజాపక్షం/ ఖమ్మం : భగత్‌సింగ్ స్ఫూర్తితో వ్యవసాయ రంగ పరిరక్షణ, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం సంజీవరెడ్డి భవన్‌కు ఎదురుగా గల భగత్‌సింగ్ విగ్రహానికి కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లు అమరత్వం పొంది 95 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంయుక్త కిసాన్ మోర్చా నేతలు తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద ప్రభావం భారతదేశంపై గణనీయమైన ప్రభావం చూపుతుందన్నారు. ట్రంప్‌తో మోడీ చేసుకున్న ఒప్పందం భారతదేశ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేయనుందని నేతలు ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశం అలీనదేశంగా కీర్తినొందిందని కాని మోడీ ఇప్పుడు ట్రంప్ ముందు మోకారిల్లుతున్నారని వారు ఆరోపించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లాంటి అమరుల త్యాగాలను గుర్తు చేసుకుని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యత, వ్యవసాయ రంగ పరిరక్షణ లక్ష్యంగా ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు దొండపాటి రమేష్, బొంతు రాంబాబు, నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కోటయ్య, ప్రకాష్, వాసిరెడ్డి ప్రసాద్, మలీదు నాగేశ్వరరావు, ఎస్‌కె మీరా, యర్రా శ్రీనివాసరావు, ఖాసీం, అప్పారావు, వెంకన్న, వెంకటేశ్వర్లు, పాశం అప్పారావు, కూచిపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన అధికారులు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికార యంత్రాంగం స్పందించి మానవీయ కోణంలో తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం తెలిపారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన రాయల రమేష్, సులోచన దంపతులు 20 ఏళ్ల క్రితం ఖమ్మం నగరానికి వలస వచ్చారు. వీరి చిన్న కుమారుడు 18 సంవత్సరాల అజయ్ మెదడు ఎదుగుదల లోపించి మంచానికే పరిమితమయ్యాడు. వారికి సొంత ఇల్లు లేని కారణంగా కిరాయి ఇల్లు దొరకగా అనేక ఇబ్బందులు పడుతున్నట్లు గతంలో ప్రజావాణి లో దరఖాస్తు చేసుకున్నారు. అట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు గుర్తించారు. దీనిపై స్పందించిన అధికారులు ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించేలా డబుల్ బెడ్‌రూం ఇల్లు కేటాయించారు. ఇట్టి విషయంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు అల్లిపురంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయంలో బ్లాక్ నెం. 5నందు జి7ఇంటిని కేటాయిస్తూ ఉత్తర్వులను రమేష్ సులోచన దంపతులకు సోమవారం అందజేశారు. జిల్లా అధికార యంత్రాంగం తక్షణ స్పందనతో ఆ కుటుంబంలో నూతన ఆశలు చిగురించాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ పట్ల అభినందనలు వ్యక్తం చేశారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/సత్తుపల్లి: లిటిల్ ఛాంప్స్ ఎడ్యుకేషన్ అకాడమీ వారు నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ ఆరవ తరగతి విద్యార్థి షేక్ హనీఫ, ఏడవ తరగతి విద్యార్థి నక్క జోష్ విత్ చరణ్, 8వ తరగతి విద్యార్థి షేక్ ఆస్పియా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం బహుమతిగా అందుకున్నట్లు టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో సావర్కర్, హాసిని, ఆస్పియా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం, మ్యాథ్స్ ఒలంపియాడ్ లో ఆరవ తరగతి విద్యార్థి షీమా, సావర్కర్, ఏడవ తరగతి విద్యార్థి జోషిత ఉమాశ్రీ, 8వ తరగతి విద్యార్థి షేక్ ఆసిఫియా రాష్ట్రస్థాయిలో ర్యాంకుల సాధించి గోల్డ్ మెడల్ , ప్రశంసా పత్రం సాధించారన్నారు. ఒలంపియాడ్ ఎగ్జామ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వందమంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగిందన్నారు. విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని జవహర్ నగర్ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ లక్ష్మి దంపతులు సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ లక్ష్మి దంపతులను ఆలయ కమిటీ బాధ్యులు, వార్డ్ కౌన్సిలర్ ఉప్పు నాగమణి హనుమంతరావులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దివల పెద్దిరాజు, దివేళ, శ్రీను, రమేష్, గంధం బాబీ, రామక్రిష్ణ, వెంకటేశ్వరరావు, వాసు, జి.కాశీ విశ్వనాథ్, భీమిరెడ్డి కృష్ణారెడ్డి, మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలోని పొన్నెకల్లు పంచాయతీపరిధిలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిని ఈనెల 25,26తేదీల్లో నిర్వహించనున్న శ్రీ చైతన్యోత్సవ్2026లో భాగంగా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో జరిపారు. ఈ శిబిరంలో కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, కళాశాల డైరెక్టర్ సాయిగీతిక స్వయంగా రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా 84మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మెడికల్ కళాశాల సంచాలకుడు డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ.. .ఆరోగ్యవంతమైనా వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి చేయవచ్చునన్నారు. మనం ఇచ్చే రక్తం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణకుమార్, కళాశాల డీన్ డాక్టర్ వి. సుదర్శన్, ఏఓ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీకుమార్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ చార్యులు, సురేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మంచినీరందిచడమే లక్ష్యం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : గ్రామంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరందించడమే లక్ష్యం అని సర్పంచ్ బండి సతీష్ అన్నారు. సోమవారం ఖమ్మంరూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎండాకాలం నేపథ్యంలో భూగర్భజలాలు ఇంకిపోతుంటాయని, ప్రజలు అప్రమత్తతతో నీటిని వృధా కాకుండా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. అంతేకాకుండా రేపటి తరాలకు మంచినీరు అందించే గురుతర భాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ దావూద్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు బండి జగదీష్, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి కిరణ్‌కుమార్, వార్డు మెంబర్లు కందుల భాస్కర్, గుండె తిరుపయ్య, బండి రవికుమార్, చుంచు జానకి రాములు, పప్పుల రమణ, బొడ్డు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు



ప్రజాపక్షం/చింతకాని : సేంద్రియ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త ఎండీ లతీఫ్ పాషా రైతులకు సూచించారు. సోమవారం చింతకాని మండలం బాస్వపురం రైతు వేదిక నందు జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరిక్షలు చేయించుకోవాలన్నారు. అపరాలు సాగులో మేలైన యాజమాన్యాలు, పంటల్లో సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. రైతులు నేరుగా విత్తుకునే వరి సాగు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నాగజ్యోతి, వి.చైతన్య, గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు, ఏవో సోములపల్లి మానస, ఏఈవో ఆయేషా , పరిశోధన సిబ్బంది వినయ్, సాయిబాబా, రైతులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజాపక్షం/కొత్తగూడెం : పదో తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంగరేణి కాలరీస్ హైస్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్, బాబూ క్యాంపు పిఎం శ్రీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షల నిర్వహణను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్‌కు తావులేకండా చూడాలని, ఇన్విజిలేటర్లు, సిబ్బంది బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 (బి) సెక్షన్ అమలు వంటి అంశాలపై కూడా ఆరా తీశారు. ఈ తనిఖీల్లో భాగంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ధర్నా




ప్రజాపక్షం/కూసుమంచి: కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ ఐఎఫ్టీయూ కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు మార్చి 23న హైదరాబాద్‌లోని లేబర్ కమిషన్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు వెళ్లకుండా కూసుమంచి పోలీసులు ఐఎఫ్టీయూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్నను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం ధర్నా కార్యక్రమం సమయం పూర్తయ్యాక ఇంటికి వెళ్లాలని సూచిస్తూ విడుదల చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఐ వెంకన్న మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లను కార్మిక లోకం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేసి ఈ చట్టాలను అమలు చేయాలనే ప్రయత్నాలు విఫలమవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మికుల శ్రమను దోచుకునే విధానాలను కార్మికులు సహించరని, దేశ వ్యాప్తంగా కార్మికులు ఏకమై తమ హక్కుల కోసం పోరాడుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీ కార్మికుల సమస్యలను గుర్తించి నిర్ణయాలను పునర్విమర్శించాలన్నారు.

## బిక్షం నాయక్ కృషి మరువలేనిది



ప్రజాపక్షం/కూసుమంచి : పేద ప్రజల కోసం నిరంతరం పని చేస్తూ సీపీఎం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన హలవత్ బిక్షం నాయక్ మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కూసుమంచి మండలంలోని కోక్యతండలో జరిగిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ దొరల వ్యతిరేక పోరాటాల్లో బిక్షం నాయక్ కీలక పాత్ర పోషించి పార్టీని బలోపేతం చేశారని గుర్తు చేశారు. బిక్షం నాయక్ కుమారులు హలవత్ చాంప్లా నాయక్, హలవత్ నాగేశ్వరరావు ప్రస్తుతం కూడా పార్టీ కార్యాకలాపాల్లో కొనసాగుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లెల సన్మతరావు, తోటకురి రాజశేఖర్, శీలం గురుమూర్తి, గన్య నాయక్, హలవత్ నరసింహా, జువాజీ శ్రీను, సర్పంచులు బిక్షం నాయక్, మన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాలు, సీఎస్పీ నిర్మాణాన్ని పరిశీలించిన ఏపిడి



ప్రజాపక్షం/జూలూరుపాడు: జూలూరుపాడు నర్సరీలో పనులను, పని పదేసాలను ఏపీడి విజయ భాస్కర్ రెడ్డి మొక్కల పెరుగుదలను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలో మాచినేని పేట తండా గ్రామస్తులు జూలూరుపాడు ఎర్ర చెరువులో చేస్తున్న పూడికతీత పనిని, మస్టర్లను పరిశీలించి, మార్కింగ్, కూలీలకు వస్తున్న వేతనాలను, పని ప్రదేశాల వద్ద కూలీలకు కల్పిస్తున్న కనీస వసతులను అక్కడ పనిచేస్తున్న కూలీలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశం వద్ద భోజనాలు చేస్తున్న కూలీలతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పని ప్రదేశం వద్ద భోజనాలు చాలా మంచి పద్ధతి అని కొనియాడారు. పడమటి నర్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలో సేవాలాల్ గుట్టపై జరుగుతున్న స్టాగ్గెర్డ్ ట్రెంచెస్ పనిని, మస్టర్లను పరిశీలించి డిమాండ్ బట్టి పనికి రాని కూలీలందరూ పనికి హాజరు కావాలని, ప్రతీ 2 రోజులకు ఒకసారి పంచాయతీ కార్యదర్శి పని ప్రదేశాన్ని, మస్టర్లను పరిశీలించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నుంచి అందాల్సిన కూలీల చెల్లింపులు త్వరలోనే ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే వారి వారి ఎకౌంట్ నెంబర్లకు జమవుతాయని తెలిపారు. అనంతరం సీఎస్పీ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం ఉపాధి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తాళ్ళూరి రవి, ఏపీఓ రామావు, ఇసి సైదులు, పంచాయతీ కార్యదర్శులు ఖాదర్ వలీ, హారిక, ఎఫ్ఏ లు రమేష్, రవి, మేట్లు, పడమటి నర్సాపురం సర్పంచ్ సంగం లక్ష్మీ కుమారీ తదితరులు పాల్గొన్నా రు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు

**- కలెక్టర్ అంకిత్**




ప్రజాపక్షం/కొత్తగూడెం : జిల్లా రైతాంగం ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి పంటల దిగుబడులు గణనీయంగా పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ఆయన హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంట వ్యాధి నివారణకు సంబందించి నిర్వహించిన జాతీయ ఉచిత టీకాల గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు, అదే విధంగా వివిధ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల నిర్వహణ విధానాలు, వ్యవసాయ యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలు, నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులతో అకాల వర్షాలు, వడగండ్ల వానలు, వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ ఆధునిక పద్ధతులను అనుసరించడం మేలన్నారు. వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న సాంకేతిక మార్పులను రైతులు స్వీకరించి అధునిక విధానాల ద్వారా ఖర్చులను తగ్గిస్తూ దిగుబడులు పెంచుకవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రవేత్తల సలహాలు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అంకిత్ కోరారు. పంట మార్పిడి విధానాలను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడం తోపాటు పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ కిసాన్ మేళాను సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయం వైపు అడుగులేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యుటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, వ్యవసాయాధికారి బాబూరావు, ఉద్యానశాఖ అధికారి కిషోర్, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, త్రి ఇంక్లైన్ సర్పంచ్ ఈసం ప్రవల్లిక, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ భరత్, ఆత్మ చైర్మన్లు వీరభద్రరావు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**శ్రీరామ్ సీడ్స్ తో నిండా మునిగిన రైతన్నలు**
**ప్రజాపక్షం కథనానికి స్పందన**


అన్నదాతకు న్యాయం జరిగేనా..?

-వెంకటరమణ సీడ్స్‌పై చర్యలుంటాయా...?
-శ్రీరామ్ ఫౌండేషన్ సీడ్స్ ఆర్.ఎస్.ఆర్ 15048 నకిలీనా...
-ప్రతి ఏటా విత్తనాల లోపంతో సత్తుపల్లి రైతన్నలకు కన్నీ...
-వ్యవసాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు...
-డీలర్లకు అధికారులు గులాం గిరి చేస్తున్నారా...
-తప్పెవరిది.. డీలర్లదా, రైతన్నలదా లేక అధికా...

ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి మండలంలో ఏడు గ్రామాలలోని సుమారు 100 మంది రైతులు, 500 ఎకరాలలో శ్రీరామ్ ఫౌండేషన్ సీడ్స్, ఆర్ ఎస్ ఆర్,15048 (తెలంగాణ సోనా) అనే రకం విత్తనాలతో మోస పోయినా అన్నదాతకు న్యాయం జరిగేనా...?. అన్నదాతకు మాయ మాటలతో విత్తనాలు సరఫరా చేసిన పట్టణంలోని పాతసెంటర్ లో గల విత్తన డీలర్ కడవకొల్లు ప్రసాద్, వెంకటరమణ సీడ్స్ షాప్ పై చర్యలుంటాయా అని రైతులు వ్యవసాయశాఖాధికారులను ప్రశ్నిస్తున్నారు. సుమారు 3 నెలల క్రితం వ్యయ ప్రయాసల కోర్చి విత్తువిత్తి సాగు ప్రారంభించారు. ఈ గడిచిన 3 నెలల నుండి రైతన్నలు పంట చేతికందే వరకు కాయాకష్టం చేశారు. చివరికి పంట ఈనే దశలో రైతన్నలకు దిమ్మ తిరిగి బొమ్మ కనిపించింది. ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నలకు పొట్ట దశలోనే తాలు గింజలు దర్శనమివ్వటంతో ఖంగుతిన్నారు. ఈ పరిస్థితి ఈనాడు వచ్చింది కాదు సత్తుపల్లి రైతులను ప్రతి ఏడు వెంటాడుతున్న నకిలీ విత్తనాల ముప్పు. ప్రతి ఏటా ఆశలతో విత్తనాలు చల్లే రైతన్నకు ఈసారి కూడా నిరాశే మిగిలింది. నాణ్యతలేని లేదా నకిలీ విత్తనాల కారణంగా పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఇది ఒక్క... ఘటన కాదని రైతులు చెబుతున్నారు. ప్రతి ఏడాది ఇదే ... వృతమవుతుందని, విత్తనాల నాణ్యతపై సరైన పర్యవేక్షణ లేకపోవడమే కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక వ్యవసాయ శాఖ అధికారులపై కూడా రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లోకి వస్తున్న విత్తనాలపై ముందస్తు తనిఖీలు జరగడం లేదని, ఫిర్యాదులు చేసినా స్పందన ఆలస్యంగా ఉంటోందని అంటున్నారు. డీలర్ల పాత్ర కూడా ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. కొన్ని సందర్భాల్లో నాణ్యత లేని విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే డీలర్లు కూడా పైస్థాయి ఒత్తిళ్లకు లోనవుతున్నారా అనే అనుమానం వ్యక్తమవుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అధికారులుడీలర్ల మధ్య అనుమానాస్పద సంబంధాలు ఉన్నాయా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. వ్యవస్థలో లోపాలు ఉన్నప్పటికీ, దాని భారం మాత్రం రైతులపైనే పడుతోంది.ఈ నేపథ్యంలో తప్పు ఎవరిది అనే ప్రశ్న తలెత్తుతోంది. సీడ్ కంపెనీలు, డీలర్లు, అధికారులు ఈ ముగ్గురిలో ఎవరి నిర్లక్ష్యం జరిగినా, చివరికి నష్టపోయేది రైతే అనేది జగమెరిగిన సత్యం. 100 మంది రైతులు 500 ఎకరాలలో పంట నష్టపోయారు. కాని ఇప్పటి వరకు ఏ ఒక్కరూ రైతుల పక్షాన నిలిచిన వారు లేరు. అన్నదాత అయ్యా నాకు అన్యాయం జరిగింది అని మొత్తుకుంటుంటే అధి...



ప్రజాపక్షం/సత్తుపల్లి: శ్రీరామ్ సీడ్స్ తో నిండా మునిగిన రైతన్నలు అనే శీర్షికన ఈనెల 21న ''అన్నదాతకు న్యాయం జరిగేనా'' అనే శీర్షికన సోమవారం ప్రజాపక్షం పత్రికలో వెలువడిన కథనాలకు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. సోమవారం సత్తుపల్లి మండలం గౌరిగూడెం, సిద్ధారం, రేజర్ల, సదాశివునిపాలెం గ్రామాలలోని వరి పంటలను వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. శ్రీరామ ఆగ్రో జెనెటిక్స్ కంపెనీకి చెందిన ఆర్ ఎస్ ఆర్ 15048 అను వరి రకం తాలు కంకులు అధిక మొత్తంలో వచ్చాయని రైతుల ఫిర్యాదు, పత్రికలలో వచ్చిన కథనాల మేరకు ఆయా గ్రామాలకు చెందిన రైతుల వరి పంటను శాస్త్రవేత్తలు పరిశీలించి నమూనాలను సేకరించినట్లు మండల వ్యవసాయ శాఖాధికారి వై శ్రీనివాసరావు తెలిపారు. నివేదిక ఆధారంగా తదుపరి కార్యచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సుచరిత దేవి, కో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ టి. పావని, కౌటక శాస్త్రం కె వి కె, పి ఎస్ ఎం ఫణిశ్రీ, విస్తరణ శాస్త్రవేత్త కేవీకే వైరా, టి వేణుమాధవ్, విత్తన ధ్రువీకరణ అధికారి వరంగల్, వ్యవసాయ విస్తరణ అధికారి కే ఆశాజ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి




ప్రజాపక్షం/జూలూరుపాడు: భయమెరుగని భారతీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గుగులోతు వంశీ పేర్కొన్నారు. స్థానిక జూలూరుపాడు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా వంశీ భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వంశీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే భారతదేశ స్వతంత్ర ఉద్యమానికి స్వాతంత్ర్య జ్వాలలను తన మనసు నిండా నింపుకొని స్వాతంత్రం ఉద్యమం వైపు ఆకర్షితులై భారత దేశ స్వతంత్ర సంగ్రామం వైపు అడుగులు వేశారు అన్నారు. స్వాతంత్ర పోరాటం ఉవెత్తిన ఎగసి పడుతున్న తరుణంలో 1929 నా పార్లమెంట్ పై బాటకేశ్వర దత్ తో పొగ బాంబులు వేసి కరపత్రాలు విధి జల్లి విప్లవం వర్ధిల్లాలి.. నినాదాలు ఇచ్చారు. భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి ఆయన చరిత్రను పాఠ్యాంశాలో చేర్చాలి అన్నారు. మార్క్సిజం వైపు భగత్ సింగ్ ఆలోచనలు భగత్ సింగ్ అతని సహచరులు భారత కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై భారత కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించారు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ ల ఉరిని ఆపి ఉంటే దేశంలో ఉన్న యువత విద్యార్థుల్లో భగత్ సింగ్ స్వాతంత్ర జ్వాలలను మరింత రగిలించేవాడని ఆయన అన్నారు. భగత్ సింగ్ బలిదానం ద్వారా అమరవీరుడిగా భగత్ సింగ్ గుర్తింపు పొందాడు. భగత్ సింగ్ మరణం తర్వాత దేశంలో విప్లవ ఉద్యమాలు మరింత బలపడ్డాయని భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో విప్లవ భావజాలం కలిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఏర్పాటుకు దోహదపడ్డాయని ఆయన అన్నారు. సార్వభౌమ అధికారం లౌకికవాదం సోషలిజం సెక్యులరిజం కమ్యూనిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తి ప్రదాత భగత్సింగ్ అని ఆయన కొనియాడారు. నేటి తరానికి స్ఫూర్తిదాత చరిత్ర వీరుల్ని విప్లవదీరులని పట్టిస్తుంది అలాంటి పోరాట యోధుడిని భగత్ సింగ్ భారతమాత సంఖ్యలను తెంచేందుకు ఉరితాడుని పూలమాలలుగా వేసుకొని ధైర్యశాలి ఆదర్శానికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకొని నేటి యువత విద్యార్థులు విద్యా కాషాయకరణ కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బాలాజీ, నవీన్, అనిల్ కుమార్, ప్రవీణ్, అఖిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుల ఆశయసాధనకు పునరంకితమవుదాం

**- నేటి యువతకు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ స్ఫూర్తి అవసరం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**
**- ఘనంగా భగత్‌సింగ్ 95వ వర్ధంతి**



ప్రజాపక్షం/కొత్తగూడెం : దేశం, సమ సమాజ స్థాపన కోసం అమరులైన విప్లవీరుల అశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ పునరాంకితం కావాలని, వాలి బలిదానాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో సర్దార్ భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విప్లవ వీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ బ్రిటీష్ నిరంకుశ పాలనను ఎదిరించి పోరాడి, అతి చిన్న వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ త్రయం ధైర్య సాహసాలు నేటి యువతరానికి గొప్ప స్ఫూర్తి నిస్తాయని పేర్కొన్నారు. కేవలం బ్రిటీష్ వారిని వెళ్లగొట్టడమే కాకుండా దోపిడీలేని సమానత్వంతో కూడిన సమాజాన్ని నెలకొల్పాలని వారు కలలు కన్నారన్నారు. ఈ అమర వీరుల ఆశయాల కోసం నిరంతర పోరాటాలు చేయడమే వారికిచ్చే నిజమైన నివాళి అన్నారు. నేటి పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను వారికి కావాల్సిన వారికి కారు చౌకగా దోచి పెడుతున్నారని, దీనికి వ్యతిరేకంగా విప్లవ వీరుల స్ఫూర్తితో పోరాటాలు సాగించాలన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం యువత నడుమ బిగించాలని, అప్పుడే వారి త్యాగాలకు సార్థకత చేకూరుతుందని తెలిపారు. దేశభక్తి అనేది కేవలం మాటలకే పరిమితం కాకుండా పేదలు, అనగారిన వర్గాల కోసం పనిచేయాలన్నారు. ఈ చారిత్రత త్యాగాలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పోరాట పంథాలో పయణించి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, వి మల్లిఖార్జున్, గోనె మణి, నాయకులు మాతంగి లింగయ్య, లక్ష్మీ నారాయణ, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు తీసేవారు లేరా..!?

**-వీధికో షాపు.. అధిక ధరలు**
**-ఉమ్మడి జిల్లాలో నిత్యం రూ. 2.5 కోట్ల అమ్మకాలు**
**-మినీ బార్లను తలపిస్తున్న దుకాణాలు**
**- కానరాని ఎక్సైజ్ అధికారులు**



ప్రజాపక్షం/చింతకాని : తెలంగాణలో గుడుంబా ఆనవాళ్లు పోవడంతో వాటి స్థానంలో బెల్టు షాపులు ఆక్రమించాయి. ఏ మూల చూసినా అవే దర్శనమిస్తున్నాయి. వీటిపై నియంత్రణ కొరవడడంతో పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. కిరాణం, కూల్ డ్రింక్స్ షాపు, హోటల్లు, పాన్ షాపుల్లో సీసాల మోత మోగిపోతుంది. గ్రామాల్లో శ్రమ జీవుల బ్రతుకులను బుగ్గి చేస్తూ బెల్టు షాపులు మందు బాబుల జేబుకు చిల్లులు పెడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### మద్యం వ్యాపారుల సిండికేట్...

మండల కేంద్రంల్లో , పట్టణాల్లో లైసెన్స్ పొందిన మద్యం వ్యాపారులంతా సిండికేట్‌గా ఏర్పడి బెల్టు షాపులకు మద్యం అమ్ముతున్నారు. ఒక్కో పల్లెల్లో నాలుగు నుంచి పది వరకు బెల్టు దుకాణాలు ఏర్పడ్డాయి. వైన్ షాపు యజమానులు బెల్టు షాపుల వారికి ఒక్కో క్వార్టర్ పై రూ. 20 అదనంగా వసూలు చేస్తుంటే వైన్ షాపు కంటే బెల్టు దుకాణాల్లో ఒక్కో బాటిల్ పై రూ.40 అదనంగా వసూలు చేస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని దుకాణాల్లో నిత్యం రూ.2.5 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు అనదికారిక అంచనా. ప్రభుత్వం ఆబ్కారీ అధికారులకు అమ్మకాలపై లక్ష్యం విధించడంతో వారు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### నేరాలకు ఊతం...

గ్రామస్థాయిలో మద్యం అమ్మకాలు పెరిగిపోగా బానిసలుగా మారిన వారు తాగిన మైకంలో గొడవలు చేస్తున్నారు. మత్తులో ఏం చేస్తున్నారో తెలియడం లేదు. చాలా గ్రామాల్లో బెల్టు షాపుల్లో మద్యం సేవిస్తూ పలువురు తగాదా ష్ద ఘటనలు చూవాం . ఇలా ప్రతి చోటా మత్తులో దూషణలకు పాల్పడుతూ కొట్టుకుంటున్నారు. ఇండ్లలో సైతం ఘర్షణలకు పాల్పడుతున్నారు. అంతేగాక తాగిన మైకంలో ప్రాణాలు వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలు.

### మినీ బార్లను తలపించేలా బెల్టు దుకాణాలు...

గ్రామాల్లో బెల్టు షాపులు మినీ బార్లను తలపించేలా వ్యాపారం చేస్తున్నాయి. జిల్లాలోని పలు గ్రామాల్లో లెసన్స్‌డ్ దుకాణంలో రోజు వారీ జరిగే అమ్మకాల కంటే 5రెట్లు వ్యాపారం బెల్టు షాపుల్లో నడుస్తున్నాయంటే వ్యాపారం ఏ స్థాయిలో జరుగుగుందో అర్థం చేసుకోవచ్చు.జిల్లాలోని కామేపల్లి, చింతకాని, రఘునాధపాలెం, ఖమ్మం రూరల్ , ధ్రల్, ఇల్లందు తదితర ప్రాంతాల్లోని లైసన్స్‌డ్ దుకాణాల్లో జరిగే వ్యాపారం బెల్టు షాపుల ద్వారానే జరుగుతుందనేది బహిరంగ రహస్యమే.

### మొబైల్ వ్యాపారం...

కిరాణాం సరుకులు, కూరగాయలు వస్తువులు హోల్ సేల్ వ్యాపారాలు గ్రామాల్లో తిరిగి రిటైల్ వ్యాపారులకు సరుకు అమ్మడం చూశాం . ఈ పద్ధతిని ఇప్పుడు మద్యం వ్యాపారులు కూడా అవలంభిస్తూ కోట్లు గడిస్తున్నారు. మీరు మాషాపు వద్దకు రావాల్సిన అవసరం లేదు. మీకు కావాల్సి మద్యం మేమే మీ బెల్టు షాపు వద్దకు వచ్చి అందిస్తామని వ్యాపారం చేస్తున్నారు. ఖమ్మం నగరంలోని కొన్ని దుకాణాల నుండి నిత్యం ఆటోలో ఖమ్మం కార్పొరేషన్ లోని కొత్తూరు, అగ్రహారం, అల్లీపురం, ధంసలాపురం, కొత్తకాలనీ , పుట్టకోట, రుద్రంకోట లకు తిరుగుతూ మద్యం సరఫరా చేస్తున్నారు. ఖమ్మం బోనకల్ , ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి కిరువైపులా మా వద్ద మద్యం దొరుకుతుందని బెల్టు దుకాణాల యజమానులు ఖాళీ మద్యం సీసాలను బహిరంగంగా ప్రదర్శిస్తున్నా ఎకైజ్ అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదంటే మామూళ్ల మత్తు ఎలా ఉందో అర్ధమౌతోంది. చింతకాని మండలంలోని మూడు మద్యం దుకాణాలు సిండికేట్‌గా ఏర్పడి మండలంలో బెల్టు దుకాణాలు తమ షాపుల్లో నే మద్యం కొనుగోలు చేయాలని వేరే చోట మద్యం కొనుగోలు చేయకూడదంటూ బెల్టు దుకానాల్లో దూరి సోదాలు సైతం చేస్తున్నారు. ఈ దుకాణాల ద్వారా రోజుకు కేవలం బెల్టు షాపుల ద్వారా రూ.6.50 లక్షల మద్యం అమ్మకాలు సాగుతున్నట్లు సమాచారం. కలెక్టరేట్ కు సమీపంలోని ప్రభుత్వ పాఠశాల చుట్టూ బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసినా అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

## 'సుభిక్ష' తో రైతులు సుభిక్షం

ప్రజాపక్షం/చింతకాని : క్రాప్‌జిన్ కంపెనీకి చెందిన సుభిక్ష మొక్కజొన్న రకం సాగు చేసిన రైతులందరూ సుభిక్షంగా ఉంటారని క్రాప్ జిన్ కంపెనీ ఎండీ నరేంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన బండారుపల్లి వెంకటనారాయణ సాగు చేసిన సుభిక్ష రకం మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రంలోకంపెనీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ప్రశాంత్ , అఫ్రోజ్ , డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు , సిబ్బంది లోయ సైదులు, దుర్గా ప్రసాద్, రాజు రెడ్డి , రైతులు పాల్గొన్నారు.



## యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు నడవాలి



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు నడవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య అన్నారు. సోమవారం భగత్‌సింగ్ 95వ వర్ధంతి వేడుకను పురస్కరించుకొని మండల కేంద్రంలో భగత్‌సింగ్ సెంటర్ నందు భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించి, పూలమాలలు సమర్పించి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భగత్‌సింగ్ ఆశయ సాధనకై కృషి చేయాలని, ఎందరో మహనీయులు చేసిన త్యాగాల బాటలో మనం నడుస్తున్నామని, అసమానతలు లేని సమాజ స్థాపన భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని, కొంత మంది కబంద హస్తాల్లో నలిగిపోతున్న భారతావనికి విముక్తి కలిగించేందుకు యువత నడుం బిగించాలని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు యువతరం చేతిలోనే ఉందని, యువత అన్ని రంగాలల్లోనూ విజయం సాధించే దిశగా పయనించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు, ఏఐటియూసి మండల కార్యదర్శి కుంట సహదేవ్, సిపిఐ నాయకులు మద్దెల వెంకటేశ్వర్లు, నరెడ్ల శివ, మలిపెద్ది లాజరు, కుంట వినయ్, రేసు సూరిబాబు, గోగుల గణేష్, నల్లమాసు అజయ్, దూకుంట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/చంద్రుగొండ: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ తనూజ మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్య సమస్యలతో వచ్చిన రోగులను స్పెషలిస్టు వైద్యులు పరీక్షించి అవసరమైన చికిత్స అందించామని తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల నుండి వచ్చిన ప్రజల్లో సుమారు 286 మంది వైద్య సేవలను పొందగా, వారిలో 72 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సరళ, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ నవీన్‌రెడ్డి, డాక్టర్ నాగజ్యోతి, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు



ప్రజాపక్షం/కారేపల్లి:మండలంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులకు మద్యం తరలింపును అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వసంత లక్ష్మి తెలిపారు. అప్పాయిగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో తగినంత సిబ్బంది లేకపోయినా, అందుబాటులో ఉన్న సిబ్బందితోనే అక్రమ మద్యం సరఫరాపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. బెల్ట్ షాపులను ఎలాంటి మద్యం చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, మండలంలో ఎక్కడైనా గుడుంబా తయారీ జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే ఎక్సైజ్ కార్యాలయానికి తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో అక్రమ మద్యం వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సర్పంచ్ బాబురావుకు నివాళి



ప్రజాపక్షం/కారేపల్లి: కారేపల్లి మండల పరిధిలోని పాతకమలపురం గ్రామ సర్పంచ్ తేజవత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, సోమవారం వైరా మాజీ ఎంఎల్ఏ లావుడియా రాములు నాయక్ గ్రామానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఆర్థిక సహాయం కూడా అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కట్ల ఫకీరయ్య భార్య కట్ల భద్రమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను కూడా మాజీ ఎంఎల్ఏ పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సంఘం మండల మాజీ అధ్యక్షులు ధరవత్ పాండ్య నాయక్, మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, స్థానిక నాయకులు కొత్త తిరుపతయ్య, కాటన్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, కొర్ర నాగేశ్వరరావు, తేజవత్ కిషన్, పాతకమలపురం యూత్ అధ్యక్షులు భూక్య నందు, భూక్య రవి, శ్రావణ్, జంలా, రాజేష్, కోటి, వెంకట్, గిరిజన నాయకుడు భూక్య రాంకిషోర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మాదారం గ్రామానికి బోర్‌వెల్ మంజూరు

ప్రజాపక్షం/కారేపల్లి: మాదారం గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్ మంజూరు అయింది. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో ఎంపీ నిధుల ద్వారా ఈ బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నారు. గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ నిరంతరం కృషితో మసీదు ఎదురుగా రూ 80వేల వ్యయంతో బోర్‌వెల్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులు ఎస్టీ కేటగిరీ కింద మంజూరు కావడం విశేషం. గ్రామ ప్రజల తాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్థానికులు స్వాగతిస్తూ సర్పంచ్ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు




-దండి సురేష్



**ప్రజాపక్షం/ మధిర :** ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. దేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని మోడీ పాలన వైఫల్యం దేశ ప్రజలకు కొత్త ఇబ్బందులను తెచ్చిపెడుతుందని ఆయన ఆరోపించారు. మధిర సిపిఐ మండల సమితి సమావేశం సోమవారం మడుపల్లిలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సురేష్ మాట్లాడుతూ దేశంలో ప్రజలను విస్మరించి మోడీ పాలన సాగిస్తున్నారని కేవలం కార్పొరేట్ల కోసమే మోడీ ప్రధానిగా ఉన్నారని సురేష్ ఆరోపించారు. పేద ప్రజల సమస్యల గురించి కేంద్ర సర్కార్ పట్టించుకునే పరిస్థితిలో లేదన్నారు. రాష్ట్రంలోనూ ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అధికారంలోకి రాక ముందు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. ముఖ్యంగా పింఛన్ల పెంపు, మహిళలకు నెలకు రూ.2,500 జమ చేయడం సహా ఆరు గ్యారెంటీల అమలులో చిత్తశుద్ధి లోపించిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి రైతుభరోసా ఇప్పటికే మూడు సార్లు ప్రభుత్వం ఎగవేసిందని ఆయన తెలిపారు. ఇప్పుడు కూడా ఒక ఎకరానికి వేసి మిగిలినది 45 రోజులంటూ ప్రకటించడం ద్వారా బడ్జెట్ కేటాయింపులు కూడా అమలు చేయలేని పరిస్థితిలో ఉందన్న ఆరోపణకు తావిస్తుందని సురేష్ తెలిపారు. రైతు భరోసాను త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పింఛన్ల పెంపుపైన ప్రభుత్వం స్పందించడం లేదని నూతన పింఛన్లకు అవకాశం ఉందన్నారు తప్ప పింఛన్ల పెంపుపై ఆర్థిక మంత్రి కనీస ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముందు స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మేకల శ్రీనివాసరావు, మందడపు రాణి, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, నాయకులు ప్రకాశరావు, కామేశ్వరరావు, మరుందతి, మచ్చా వెంకటేశ్వరరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణపాయంతో కొట్టుమిట్టాడుతున్న యువకుడిని ఆదుకోవాలి





**ప్రజాపక్షం/ తల్లాడ :** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్నేపల్లి మహేష్(24) రోడ్డు ప్రమాదంలో త్రీవంగా గాయపడ్డాడు. ముత్తగూడెం వద్ద ఒక్కసారిగా కుక్క రావడంతో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుండి కిందపడిపోవడంతో తలకు బలమైన గాయలయ్యాయి. తల ముందు భాగం కంటిపైన వెనుక తలపగిలిపోవడంతో మెదడులోని రక్తం చేరి ప్లాట్ కావడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో ఆ యువకుడ్ని ఖమ్మం మమత హాస్పటల్‌లో వైద్య సేవలు అందిస్తున్నారు. తండ్రి ఇటీవల మరణించడంతో తల్లి మాత్రమే కుమారుడి బాగోగులు, వైద్య ఖర్చులు అప్పులు తీసుకువచ్చి పెడుతుంది. ప్రమాదం జరిగిమూడరోజులు కావస్తున్నప్పటికీ నేటికి కూడా యువకుడులో చలనం లేకుండా పోయింది. రోజుకి వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి అండగా ఉండాల్సిన యువకుడు రోడ్డు ప్రమాదం తీవ్రగాయాలు కావడంతో ఆతల్లి రోధిస్తున్న తీరు వర్ణణాతీతంగా ఉంది. మెరుగైన వైద్యం అందిస్తే యువకుడు కోలుకునే అవకాశం ఉందని వైద్యులు తెలుపుతున్నారు. సహృదయం కలిగిన దాతలు, స్నేహితులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆ యువకుడు ప్రాణాలు కాపాడి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ తల్లి వేడుకుంటుంది. సాయం చేయాల్సిన దాతలు 9866029654,9908460315 నెంబర్లకు ఫోన్ పే లేదా గూగుల్ పే చేసి ఆదుకోవాలని తల్లి యుశోద విజ్ఞప్తి చేస్తోంది.

# పది పరీక్ష నాడే మాతృమూర్తి మరణం

-ఓవైపు అంతిమ యాత్ర..
మరోవైపు జీవితాన్ని మలుపుతిప్పే పరీక్ష
-కన్నీళ్లను కళ్లలోనే దాచుకొని పరీక్ష రాసిన విద్యార్థి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** ఆబాలుడికి నిజంగా ఇది విషమ పరీక్షే. పదిహేనేళ్ల పసిప్రాయంలో గుండె కోతను మిగిల్చిన పరీక్ష. జీవితాన్ని మలుపుతిప్పే పరీక్ష నాడే పేగుబంధం తెగిన పరీక్ష. పదో తరగతి పరీక్షలు రాస్తున్న ఆ విద్యార్థికి పరీక్షలనాడే ఆ దేవుడు విషమ పరీక్ష పెట్టాడు ఓవైపు అనారోగ్యంతో అసువులు బాసిన తల్లి అచేతనంగా పడి ఉంటే మరోవైపు ఆ విద్యార్థి పదోతరగతి పరక్షలకు హాజరయ్యాడు. కన్నీళ్లను కళ్లలోనే నింపువుని పేపర్‌పై పెన్నుపెట్టి నిజమైన విషమ పరీక్ష రామచరణ్ ఇంటర్ చదువుతుండగా చిన్న కుమారుడు నవదీప్ పదోతరగతి తనికెళ్లలో చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం ఆమె మృతి చెందగా భర్తగారి ఊరైన బొట్లకుంటకు తీసుకెళ్లారు. సోమవారం ఉదయం పదోతరగతి పరీక్షకు చిన్నకుమారుడైన నవదీప్ హాజరుకావాల్సి ఉంది. తల్లి మృతిచెంది అచేతనంగా పడి ఉంది. ఒవైపు జీవితానికి సంబందించిన పరీక్ష మరోవైపు తల్లి అంత్యక్రియలు ఈ సందిగ్దంలో తనికెళ్లలో సెయింట్ అలోషియస్ పాఠశాలలో ఉదయం పరీక్ష రాసి మద్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్లి తల్లికి తలకొరివి పెట్టాడు. తండ్రి పాలెపు సైదులు, నాయనమ్మ ఉన్నారు.

# హెడ్‌కానిస్టేబుళ్లకు సిపి అభినందనలు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ పై వెళ్తున్న సిహెచ్ రవీంద్రనాధ్, పి.ప్రకాశ్‌రావు, జి.శ్రీనివాస్, పి.కృష్ణమోహన్‌రావులను పోలీసు కమిషనర్ సునిల్‌దత్ సోమవారం తన కార్యాలయంలో పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందించారు.

# భూదాన్ భూముల కేసులో మరో నలుగురు అరెస్ట్




**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్‌భూములపై వ్యాపారాలు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడిన నిందితుల్లో మరో నలుగురిని సోమవారం అరెస్ట్‌చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్‌వి రమణమూర్తి తెలిపారు. ఇప్పటికే భూదాన్ భూముల విషయంలో పేదల నుంచి నగదు వసూలు చేసిన ముఠాపై ఖానాపురం హవేలీ పోలీసుస్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి పదహారు మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. సోమవారం కీలక నిందితులైన కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణచారి, చిప్పనపల్లి వీరయ్య, కుంజా కృష్ణయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రధాన నిందితులైన పోలెబోయిన ముత్తయ్య, బల్లి శ్రీనివాస్, కొప్పెర వెంకన్న, కొట్టె బసు, సంపంగి వెంకటాచలం లను మెజిస్ట్రేట్ అనుమతితో పోలీసు కస్టడీపై తీసుకోచ్చి విచారణ అనంతరం తిరిగి జూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి తెలిపారు. నిందితులకు సంభందించిన అక్రమ ఆస్తులను గుర్తించి వాటిని చట్టప్రకారం స్వాధీనపరుచుకోనుటకు ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆయన వెంట ఖానాపురం సిఐ భానుప్రకాశ్ ఉన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల కేంద్రం కొణిజర్ల సిపిఐ కార్యాలయంలో సోమవారం విప్లవకారుడు భగత్‌సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు మాట్లాడుతు భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం బ్రిటిష్‌వారితో అనేక పోరాటాలు చేశారని అన్నారు. విప్లవ వీరుడు భగత్‌సింగ్‌ను, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23 న ఉరితీసిందని వీరి త్యాగానికి గుర్తుగా దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు స్మరించుకుంటున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మనిగె కోటేశ్వరరావు, నాయకులు తండు సోమయ్య, తనికెళ్ల సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, వీరేష్, గిరి, శివాజీ, సాయి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కొణిజర్ల పిహెచ్‌సిలో మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల కేంద్రం కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 218 మంది అనారోగ్య సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ రామ్‌ప్రసాద్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ పాషా, కంటి వైద్యులు డాక్టర్ ఆయేషా, పంటి వైద్యులు డాక్టర్ లావణ్య, స్త్రీ వైద్యులు డాక్టర్ సుప్రియా, ఎముల వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య పరిదిలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని శిక్షణ గ్రూప్ వన్ అధికారిణి సాయిశ్రీజ సందర్శించారు. రికార్డులు పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యకరమంలో డాక్టర్ శారద, సిహెచ్ఓ దుర్గా మల్లేశ్వరి, ఆరోగ్య కేంద్రం సిబ్బందిపాల్గొన్నారు.

# పిరిమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని పిరిమిడ్ ధ్యాన కేంద్రాన్ని రాష్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి ఉన్న మానసిక పరిస్థితులు, ఆందోళనలు ఉంటే ఒక గంట సేపు ఈ ధ్యాన పిరిమిడ్‌లోకూర్చుంటే మనకి ఎలాంటి ఆందోళనలో ఉండవని మనసు ప్రశాంతంగా ఉంటుందని మనం మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ఏదైనా కోరకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందని, ఈ ధ్యాన పిరిమిడ్‌లో కూర్చున్న వారి మూడు రెట్లు దైవ శక్తి కూడా లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ బాలుడి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు



**ప్రజాక్షం/ తల్లాడ :** తల్లాడ మండలానికి చెందిన ఓ నిరుపేద దివ్యాంగ బాలుడి కుటుంబం అద్దె ఇల్లు దొరకక పడుతున్న నరకయాతనపై తెలిసిన పొంగులేటి యంత్రాంగాన్ని పరుగులు తీయించి ఆ కుటుంబానికి అభయహస్తం అందించారు. మెదుడు ఎదుగుదల లేక 18 ఏళ్లు మంచానికే పరిమితమైన కుమారుడు అజయ్‌ను సాకుతున్న రాయల రమేష్, సులోచన దంపతలు దీనస్థితిని తెలుసుకున్న మంత్రి పొంగులేటి నిబంధనలసాకులు చెప్పి ఆ తల్లిదండ్రుల కన్నీటిని నిర్లక్ష్యం చేయెద్దు మానత్వంతో ఆలోచించి వారికి వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయండని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# సర్పంచ్‌లకు కార్యక్రమాల సమాచారం ఇవ్వాలి



**ప్రజాపక్షం/చింతకాని :** గ్రామాల్లో జరిగే స్దానిక కార్యక్రమాలకు , ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వాలని చింతకాని మండల సర్పంచ్‌లు అధికారులకు సూచించారు. సోమవారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు మండల అధికారులకు సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు సర్పంచ్‌లకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచికి విధిగా సమాచారం ఇవ్వాలన్నారు. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు , సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి నాల్గో వార్షికోత్సవం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం తాటిపూడి గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వామి ఆలయంలో సంపసాల కృష్ణా గురుస్వామి ఆధ్వర్యంలో వెంకట గురుస్వామిచే నాల్గో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణయ్య, చిత్తారు రామారావు, కాట్రాల నర్సింహారావు, రేగళ్ల నాగమణి, ఏపూరి శ్రీనివాసరావు, జవ్వాజి సతీష్, ఆంజనేయులు, బండి వీరయ్య, గోరంట్ల సంత్యం, రావూరి సురేష్, జవ్వాజి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల రక్షణకు ఐక్యపోరాటాలే శరణ్యం

**- కార్మిక శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి**
**- సాబీర్ పాషా, నరాటి**







ప్రజాపక్షం/కొత్తగూడెం : కార్మిక హక్కుల రక్షణకు ఐక్యపోరాటాలే శరణ్యమమని, ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా పిలుపుని చ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి జిల్లా కార్యాల యం శేషగిరి భవన్‌లో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను బానిసలుగా తయారు చేస్తోందన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహి స్తున్నారని, కనీస వేతన అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. ఏఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ లను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయ డాన్ని అడ్డుకోవాలని, కార్మిక శ్రేణులు రాజ కీయాలకు అతీతంగా ఏకతాటిపైకి రావా లని కోరారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పెం డింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ కార్యరణలో భాగంగా ఛలో అసెంబ్లీ, కలెక్టరేట్ ముట్టడి వంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏఐటియుసి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి మహాసభలకు ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు సిద్ధ కంవాలని కోరారు. సమావేశంలో ఏఐటియుసి జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, వంగ వెంకట్, జి వీరస్వామి, గెద్దాడు నగేష్, గోనె మణి, వేల్పుల మల్లి ఖార్జున్, ఎండి నజీర్, అహ్మద్, రామచందర్ పాల్గొన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్**



ప్రజాపక్షం/నేలకొండపల్లి: సామ్రాజ్య వాదానికి, మతోన్మాదాన్ని కి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం కర్నాటి కృష్ణయ్య భవనం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి భాను ప్రసాద్ మా ట్లాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడున్నారు. నేటి పరిస్థితిల్లో ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్య వాద శక్తులు తమ అధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నా యని, కార్పొరేట్ దోపిడీ ప్రజలపై ప్రారంభిస్తుందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాంతరంగిక భద్రత, రక్షణ కు విగాథం కలిగించే విధంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని, భవిష్యత్ తరా లకు ఉపాధి అవకాశాలు లేకుండా మళ్లీ సామ్రాజ్యవాద కబంధహస్తాల కిందకి దేశాన్ని నెట్టివేస్తున్నారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగ దలాడించిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన సామ్రా జ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సిపిఐ టౌన్ నాయకులు కాశబో యిన అయోధ్య, ఎస్ కే.సలాం, బి.మాధవరావు ఏఐవైఎఫ్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు పంచాయతీ నిధుల వినియోగంపై అక్రమాల ఆరోపణలు

**-జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఉప సర్పంచ్**
**-విచారణకు ఆదేశాలు**

ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు గ్రామ పంచాయితీలో నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ మాజీ ఉప సర్పంచ్ చిప్పా సుధాకర్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన స్వయంగా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. గత సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం పంచాయితీ పాలన ప్రత్యేక అధికారుల ఆధీనంలో ఉన్న సమయంలో పంచాయితీ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి భారీగా నిధులు ఖర్చు చేసినట్లు రికార్డుల్లో చూపించారని ఆయన ఆరోపించారు. గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగకపోయినా జరిగినట్లుగా చూపిస్తూ లక్షల రూపాయల నిధులు వినియోగించినట్లు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన ఎంబీ(మెజర్‌మెంట్ బుక్)రికార్డులు లేకుండానే బకాయిలు ఉన్నట్లు నమోదు చేయడం వెనుక పెద్ద ఎత్తున అవకతవకలు జరిగి ఉండవచ్చని చిప్పా సుధాకర్ తెలిపారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఈవ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. నిధుల వినియోగంలో అక్రమాలు జరిగినట్లు తెలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**-భార్య, సహచరుడు అరెస్ట్**




ప్రజాపక్షం/చండ్రుగొండ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిప్పనపల్లి గ్రామం డి.వి.నగర్ కాలనీలో అను మానాస్పదంగా మృతి చెందిన జాఫర్ కేసులో పోలీసులు కీలక మలుపు తిప్పారు. మొదట అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసు దర్యా ప్తులో హత్యగా తేలింది. ఈ ఘటనలో మృతుడి భార్య ఎస్.డి. ఖతీజా మరియు ఆమెతో అక్రమ సంబంధం ఉన్న షేక్ మీరా సాహెబ్‌ను సోమ వారం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు దర్యాప్తు బయటపడిన వివ రాల ప్రకారం ఖతీజాకు ఏలూరు జిల్లా చింతలపూడి గ్రామానికి చెందిన షేక్ మీరా సాహెబ్‌తో పరిచయం ఏర్పడి అది అక్రమ సంబంధంగా మారింది. ఈ సంబంధానికి భర్త జాఫర్ అడ్డుగా ఉన్నాడని భావించి, మార్చి 11 రాత్రి ఇద్దరూ కలిసి జాఫర్‌పై దాడి చేసి దిండు ముఖంపై అదిమిపట్టి శ్వాస ఆడకుండా చేసి హత్య చేసినట్లు విచారణలో వెల్ల డైంది. అనంతరం సహజ మరణంలా చిత్రీకరించి ఖననం చేసినట్లుల పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగిస్తున్న సమయంలో నింది తుల ఒప్పుకోలు ఆధారంగా నేరానికి ఉపయోగించిన ఏపీ 37సీటీ2050 బజాజ్ సీటీ 100 మెటార్ సైకిల్, మొబైల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించి దిండు మరియు చిన్నారిని బెదిరించడానికి ఉప యోగించిన కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోస్టు మార్టం నివేదిక మరియు సేకరించిన ఆధారాల మేరకు కేసులోని సెక్ష న్లను మార్చి నిందితులపై హత్య కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజర పరచేందుకు చర్యలు చేపట్టారు. ఈ కేసులో ఛేదనలో జూలూరు పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీలక్ష్మి, ఎస్ఐ శివరామకృష్ణ, సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

# రామదాసు మందిరంలో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : భద్రాచలం దేవస్థానం నిర్మా త, పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు జన్మస్థలం)లో సోమవారం శ్రీరామనవమి వేడుకలు ప్రా రంభించారు. భద్రాచలం దేవస్థానం తరహా లోనే కల్యా ణం పనులు చేపట్టారు. స్థానిక రామదాసు ధ్యాన మంది రంలో వసంతరాత్రుల సందర్భంగా శ్రీరామనవమి వేడుక లను అంగరంగ వైభవంగా చేపట్టారు. స్థానిక మహిళలు తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు ను దంచి, ముత్యాల తలంబ్రాలను కలిపారు. కళ్యాణం కు అవసరమైన సాంప్రదాయ పనులను మహిళలు అంత్యంత భక్తి శ్రద్ధలతో పూర్తి చేశారు. సామాజిక కార్య కర్త, తెలుగు బుక్ రికార్డు గ్రహీత గండికోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రామదాసు కీర్తనల భజన కార్యక్రమం ను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలంవెంకటలక్ష్మి, భక్తులు పెండ్యాల శ్రీమతి, జక్కేపల్లి ఉషా, లక్ష్మి, రాయపూడి ఉషా, మల్లికాంబా, పూజారి రమేష్ పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి 108 అంబులెన్స్‌పై ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండలానికి కేటాయించిన 108 అంబులెన్స్‌ను భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ దానోజుల మనోహర్ ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనే జర్ నజీరుద్దీన్ ఆదేశాల మేరకు జరిగిన ఈతనిఖీలో అంబులె న్స్‌లోని వైద్య పరికరాలు, మందులు, వాహనం ఫిట్నెస్‌ను పరి శీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా దానోజుల మనోహర్ మాట్లా డుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా 108 సేవలు అందుబాటులో ఉన్నాయని తెలి పారు. ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులను ఆసుపత్రికి తర లించడంలో అన్నపురెడ్డిపల్లి సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారని చెప్పారు. అత్యాధునిక సాంకేతికతో 24గంటలు 108 సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు అత్యవసర సమ యంలో ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పాఠశాలకు కుర్చీల అందజేత




ప్రజాపక్షం/కామేపల్లి: కామేపల్లి మండలం కొమ్మినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1985,86 పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయంగా రూ 25వేల విలువైన 10 కుర్చీలను సోమవారం హెచ్ఎం జ్యోతికి అందజే శారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తమవంతు సహాయం అందించామని, భవిష్యత్తులో కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైన సదుపాయా లను కల్పించేందుకు ముందుకు వస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో తుమ్మలపల్లి నాగేశ్వర రావు, గుత్తా రవి, అంబడిపూడి వీరయ్య, ఫకీరయ్య, యర్రనాగుల వెంకటేశ్వర్లు, షేక్ బాబా, రాములు, పసుమర్తి నాగలక్ష్మి పాల్గొన్నారు.

# అమర వీరులకు ఘన నివాళి



ప్రజాపక్షం/పాల్వంచ : భారతదేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏండ్ల వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్య దర్శి గుండాల సుజన్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యా లయం చంద్ర రాజేశ్వరరావు భవనంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 95వ, వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాకేష్, మహేష్, ఉదయ్, రాజేష్, నవీన్ పాల్గొన్నారు.

# రంగాపురంలో క్షుద్ర పూజల కలకలం



ప్రజాపక్షం/పాల్వంచ : మండల పరిధి రంగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కుద్ర పూజల కలకలం రేగింది.సోమవారం ఉదయం విద్యార్థులు పాఠశాలకు వెళ్ళిన విద్యార్థులకు పాఠశాలలో రంగు రంగులతో వేసిన ముగ్గులు, పూజకు ఉపయోగించిన పూలు, అగర్‌బత్తీలు తదితర పలు సామాగ్రిని చూసి ఒక్కసారిగా భయానికి లోనయ్యారు. విష యాన్ని వారి తల్లిదండ్రులకు చేరవేశారు. పాఠశాలకు చేరుకొన్న పేరెంట్స్, ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పారు. అనంతరం పాఠశాల తరగతులను నిర్వహించారు. అనంతరం పాఠశాలకు ప్రహరి గోడ లేకపోవటంతో అపరిచిత వ్యక్తులు పాఠశాలలోకి వస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంభంధిత శాఖ అధికారులు స్పందించి స్కూల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షున్ని కలిసిన నూతన కమిటీ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌ను నూతనం గా నియమించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకం గా కలిశారు. సోమవారం కాంగ్రె స్ కార్యాలయం సంజీవరెడ్డి భవ న్‌లో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌ను నూతనంగా నియమించిన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. జిల్లా కమిటీలో తమకు అవకాశం కల్పిం చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మలూరి లక్ష్మి నర్సింహారావు, అధికార ప్రతినిధి కల్యాకుంట్ల గోపాల్, ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి, కిలారు అనిల్ కుమార్, కార్యదర్శులు చింతమళ్ల రవికుమార్, దేవతా శంకర్ నాయక్, ఎగ్జిక్యూ టీవ్ సభ్యులు పాటి నర్సయ్య, యాసబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

